నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 17 జులై 2024 | పేజీలు 8


నాగుపాము శివలింగాన్ని చుట్టుకున్న దృశ్యం

శ్రీశైలంలో శివలింగాన్ని చుట్టుకున్న
## నాగుపాము

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :**

శ్రీశైలంలో మంగళవారం అద్భుతమైన దృశ్యం చోటుచేసుకుంది. శ్రీశైలం ఆలయ పరిసరాల్లోని వజ్రాల గంగమ్మ ఆలయం వెనుక భాగంలో ఉన్న చంద్ర లింగానికి నాగుపాము చుట్టుకున్న ఘటన భక్తులకు దర్శనమించింది. పరమ శివుడి కంఠాభరణముగా ఉండే నాగపాము శివలింగాన్ని చుట్టుకుని కనిపించడంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఓం నమఃశివాయ అంటూ నామస్మరణ చేశారు.

నెరణికి గ్రామంలో
## మంచినీటి ఎద్దడి

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు ఎదురుకుంటున్న ప్రజలు


వాటర్‌ట్యాంక్ వద్ద నీటి కోసం పడిగాపులు కాస్తున్న ప్రజలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండల పరధిలోని నెరణికి గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఎర్పడింది.గ్రామ ప్రజలు నీటి కోసం ప్రతి రోజు నానా ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజల ద్వారా విమర్శలు వినబడుతున్నాయి.గ్రామానికి భిగించిన పంఫ్ మోటార్ ద్వారా ప్రజలకు నీటిని అందిస్తున్నారు.ఈ మధ్య కాలంలో 10 రోజుల కోసారీ నీటిని సరఫరా చేస్తున్నారని ప్రజలు చెప్పారు.నీటి కోసం ప్రజలు తోపుడు బండ్లలో బిందెలను పెట్టుకుని గ్రామ చివరిలో ఉన్న ట్యాంక్ వద్దకు వెళ్లి ఎప్పుడు వస్తాయో తెలియని నీటి కోసం వేచి చూస్తున్నారు.వర్షా కాలం వచ్చిన మాకు నీటి అవస్థలు తప్పడం లేదని ప్రజలు

మిగతా 2లో

- గత ఏడాది కంటే ఎక్కువ సాగు



**కర్నూలు నగరం, మేజర్ న్యూస్:** జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వివిధ రకాల పంటలను రైతులు ఇప్పటి వరకు 32.59శాతం సాగు చేశారు.సాధారణ సాగు 4,19,221హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 1,36,620 హెక్టార్లలో రైతులు పంటలను సాగు చేశారు. అయితే గత ఏడాది కంటే ఎక్కువ శాతం సాగు చేశారు. గత ఏడాది సాధారణ సాగులో కేవలం 70,019హెక్టార్లలో సాగు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సాగు చేసిన పంటల్లో ప్రధానంగా పత్తి 2,43,689 హెక్టార్లు కాగా 86,146 హెక్టార్లలో సాగు చేయగా, వేరుసెనగ 58,969హెక్టార్లు కాగా 20,964 హెక్టార్లు, కందులు 25,557హెక్టార్లు కాగా 13,184హెక్టార్లు,మొక్కజొన్న

మిగతా 2లో

జిల్లాలో 32.59 శాతం
# పంటల సాగు



జిల్లా అంతటా
## మోస్తరు వర్షపాతం నమోదు

- ఏడు మండలాల్లో సాధారణ వర్షపాతం


వర్షం కురుస్తున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్:** జిల్లాలో గత వ ంవా డ ంరోజు లు ంగా వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఏ మండలంలో కూడా భారీ వర్షాలు కురిసినట్లు వర్షపాతం నమోదు కాలేదు. వాస్తవానికి 20ఎంఎం నమోదు అయితే సాధారణ వర్షపాతం కింద లెక్కిస్తారు. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే జూన్ మాసంలో సాదారణ వర్షపాతం 77.07 ఎంఎం కాగా 140.0 ఎంఎం వర్షపాతం నమోదైంది. అంటే దాదాపు

మిగతా 2లో

చిన్నారి పై అత్యాచారం చేసి
## హత్య చేశారు

- ముచ్చుమర్రి బాలిక అదృశ్యం పై పోలీసుల అధికారిక ప్రకటన

**నందికోట్కురు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మచ్చుమర్రికి చెందిన చిన్నారి అదృశ్యం కేసుకు సంబంధించి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాలో మంగళవారం నందికోట్కూరు పోలిసు స్టేషన్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనర్ బాలిక మిస్సింగ్ కేసులో ముగ్గురు బాలురులను అదుపులోకి తీసుకొని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు

మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న పోలీసులు

వ్యవసాయ మార్కెట్‌లో అడుగు పెట్టాలంటే
## భయం..భయం

- మార్కెట్లో మౌళిక సదుపాయాలు కరువు
- పట్టించుకోని అధికారులు


మార్కెట్‌కు వస్తున్న లారీలు

బురదమయమైన పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** వర్షం వస్తే రైతులు ఎంతో సంతోషంగా, ఆనందంతో ఉండడం మనందరికి తెలిసిన విషయమే. వర్షం రావడంతో ఎంతో సంతోషించదగ్గ విషయం, కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా రైతులు అగుపించడం విచిత్రం, ఎక్కడా

మిగతా 2లో

గాజులదిన్నె ప్రాజెక్టులో
## అడుగంటుతున్న నీరు

- 0.95 టీఎంసీల నీరు
- కోడుమూరుకు కుడి కాలువ ద్వారా 100 క్యూసెక్కులు
- ఎడమ కాలువ ద్వారా 20 క్యూసెక్కులు విడుదల

వార్త 2లో

ప్రేమ పెళ్లి పేరుతో
## నమ్మించి మోసం

- రూ .14 లక్షలు స్వాహా



2లో

సూర్య



# వ్యవసాయ మార్కెట్‌లో అడుగు పెట్టాలంటే భయం.. భయం..

(మొదటి పేజీ తరువాయి)

అని ఆశ్చర్యపోతున్నారా..? మన పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీలో, వాన కురిసిందంటే వ్యవసాయ కమిటీ మార్కెట్లో రైతు అడుగు పెట్టాలంటే భయం చోటు చేసుకుంటుంది. వివరాల్లోకెళ్తే పత్తికొండ మార్కెట్లో ప్రతి సోమవారం వారపు పశువుల సంత జరుగుతోంది. చుట్టు ప్రక్కల ప్రాంతాలు, అంతర్ జిల్లాల నుండి వ్యవసాయ మార్కెట్‌కు పశువులు, జీవాలు అమ్మకానికి, కొనుగోలు చేయడానికి రైతులు వ్యాపారస్థులు వ్యాపార నిమిత్తం మార్కెట్‌కు వస్తుంటారు. సంత రోజున వర్షం వచ్చిందంటే రైతుల బాధలు వర్ణనాతీతం. వ్యవసాయ మార్కెట్ కమిటీ మొత్తం మట్టి ప్రాంతం కావడం, సరైనరోడ్లు లేక వర్షం వస్తే ఆ ప్రాంతమంతా బురదమయమై గుంతలు గుంతలుగా ఉండడంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితులు ఉన్నాయని రైతులు వాపోయారు. కొంతమంది రైతులు కొనుగోలు దారులు బురదలో జారీ పడిన దాఖలాలు ఉన్నాయి. మార్కెట్లో లారీలు, ఆటోలు, తదితర వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాహన దారులు తెలిపారు. మార్కెట్లో మౌళిక సదుపాయాలు కరువు అయ్యాయని రైతుల పట్ల అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మార్కెట్లో వ్యాపారాలు రైతుల వద్ద సుంకాలు మాత్రం సిబ్బంది ముక్కుపిండి వసూలు చేస్తున్నారని రైతులు తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌కమిటీకి లక్షల్లో ఆదాయం ఉన్న అధికారులు మాత్రం మార్కెట్‌ను పట్టించుకోకపోవడం ఏమిటని రైతులు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్లో సరైన సౌకర్యాలు కల్పించి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# ప్రేమ పెళ్లి పేరుతో నమ్మించి మోసం

**కర్నూల్ క్రైమ్ మెజర్ న్యూస్ :** నగరంలోని రాజీవ్ నగర్‌కు చెందిన ఓ మహిళ సామాజిక మధ్యమాల ద్వారా,ఆన్లైన్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తిని పరిచయం చేసుకుంది. అతను ఓ డాక్టర్ అని ఈ మహిళతో పరిచయం చేసుకున్నాడు.అనంతరం ఆ వ్యక్తి మాయ మాటలు చెప్పి నమ్మించి కొంతకాలం ప్రేమ, పెళ్లి అంటూ అతడు మహిళను తన వైపు తిప్పుకొని మోసానికి పాల్పడడం మొదలుపెట్టాడు. అతని మాటలను నమ్మిన మహిళ అతనికి కొంత నగదు అవసరం ఉందని చెప్పడంతో విడుత లవారీగా రూ.14 లక్షల35 వేల రూపాయలు ఆన్లైన్ ద్వారా ట్రాన్సాక్షన్ చేసింది. వారం క్రితం వరకు వస్తానంటూ కర్నూలుకు వచ్చి పెళ్లి చేసుకుంటానంటూ చెప్పిన అతని మాటలు నమ్మి మోసపోయింది. మళ్లీ ఇక్కడ ఇబ్బందులు ఉన్నాయని మరో రూ.15 వేలు అమౌంట్ వేస్తే వస్తానని చెప్పడంతో మోసపోయానని గుర్తించిన మహిళ మంగళవారం స్థానిక నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తిపై నాలుగో పట్టణ ఎస్సై మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేశారు

(మొదటి పేజీ తరువాయి)

చేశామని తెలిపారు. ఈ నెల వ తేదిన నంద్యాల జిల్లా ముచ్చుమర్రి గ్రామం నుండి ఒక 9 సంౠల బాలిక ఆడుకోవడానికి పార్కుకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో బాలిక తండ్రి సంగెం చిన్న మద్దిలేటి, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని,ల దానిపై అదేరోజు మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. అప్పటి నుండి బాలిక ఆచూకీ కనిపెట్టడానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టామన్నారు. తప్పిపోఇన అమ్మాయిపై ముగ్గురు మైనర్ అబ్బాయిలు అత్యాచారానికి పాల్పడి, అమ్మాయిని చేతులతో గొంతు నులిమి, చంపివేసి తర్వాత కొంతదూరం సైకిల్‌పై ఆతర్వాత మోటార్ సైకిల్‌పై ఎక్కించుకొని బాలిక మృతదేహాన్ని కృష్ణా నది బ్యాక్ వాటర్‌లో వారి తండ్రుల సహాయంతో మృతదేహానికి రాయి కట్టి నదిలో పడవేసినట్టు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. వెంటనే బాలిక మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టామని, దీనికోసం 6 టీంలు గజ ఈతగాళ్లను, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ టీం, 6 స్పెషల్ పార్టీ బృందాలు, డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలు, టెక్నికల్ టీమ్‌లను రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టినా బాలిక మృతతదేహం లభ్యం కాలేదన్నారు. నిందితులైన ముగ్గురు మైనర్ బాలురను వారి తల్లితండ్రుల ద్వారా అదుపులోనికి తీసుకున్నామని, బాలిక మృతదేహం లభ్యం కాకుండా నదిలో పడవేయడంలో ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్న కాటం యోహన్, బొల్లెద్దుల సద్గురుడులను అరెస్టు చేసి కోర్టుకు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల బదిలీపై వెళ్లిన నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఆడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 32.59 శాతం పంటల సాగు

(మొదటి పేజీ తరువాయి)

4,652హెక్టార్లు కాగా 1,768హెక్టార్లు, సజ్జ 3,639హెక్టార్లు కాగా 3,087హెక్టార్లు, ఆముదం 9,231హెక్టార్లు కాగా 3,211హెక్టార్లు, కొర్ర 1,684హెక్టార్లు కాగా అంచనాకు మించి 1,768హెక్టార్లలో రైతులు సాగు చేశారు. వీటితోపాటు ప్రొద్దుతిరుగుడు 782హెక్టార్లు కాగా 42, సోయాబీన్ 123హెక్టార్లు కాగా 55హెక్టార్లలో సాగు చేశారు. ఉద్యానవన పంటలైన మిర్చి 29,998హెక్టార్లు కాగా 1,272హెక్టార్లలో, ఉల్లి 15,698హెక్టార్లు కాగా 3,120హెక్టార్లు, టమోటా 2,606హెక్టార్లు కాగా 796హెక్టార్లు, చెరుకు 122హెక్టార్లు కాగా 10హెక్టార్లు కాగా, ఇతర పంటలు 9,009హెక్టార్లు 708హెక్టార్లలో రైతులు పంటలను సాగు చేశారు.

# నెరణికి గ్రామంలో మంచినీటి ఎద్దడి

(మొదటి పేజీ తరువాయి)

వాపోతున్నారు.గ్రామానికి సరైనా నీటి పథకం లేకపోవడంతో మంచి నీటి ఎద్దడి నెలకొందని చెప్పారు.ఇప్పటికైనా సంబంధిత ఆధికారులు వెంటనే స్పందించి ఏర్పడిన మంచి నీటి ఎద్దడిని నివారించాలని నెరణికి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పర్యాటకులు మెచ్చే రీతిలో పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయండి

**– పర్యాటక శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో సమీప పుణ్యక్షేత్రాలను సందర్శించే రీతిలో క్షేత్రాల విశిష్టతను, చక్కటి ఫోటోలను పెద్ద హోర్డింగ్‌ల ద్వారా భక్తులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని టూరిజంఅధికారులను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక మండలి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులైన జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్, టూరిజం అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ వచ్చే శ్రావణ, కార్తీక మాసాలలో జిల్లాలోని పుణ్యక్షేత్రాల లో పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుందని ఈమేర జిల్లాలోని దేవా లయాలన్నింటిని కలిపి ప్యాకేజీగా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటక రంగ ఆధీనంలోని రెస్టారెంట్లు, వసతి గృహాలలో పర్యాటకులు మెచ్చే రీతిలో అభివృద్ధి చేయాలన్నారు. ఒకే రోజులో నవనందులు, రెండు లేదా మూడు ప్రముఖ పుణ్యక్షేత్రాల ప్యాకేజీని ఒకేరోజు సందర్శించి వచ్చే విధంగా రూట్ మ్యాప్‌ను తయారు చేయాలన్నారు. బెలుం గుహలకు సమీపంలో ఉన్న పురావస్తు శాఖ వారి రాతి వనాలను సందర్శించే రీతిలో అభివృద్ధి చేయాలన్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రం పాతాళగంగలోని ప్రైవేట్ బోటు ప్రయాణానికి సం బంధించి పర్యాటక శాఖకు చెల్లించే రుసుమును 12శాతం నుంచి 10 శాతానికి తగ్గించేందుకు కమిటీ సభ్యులతో కలెక్టర్ అంగీకరించారు. నంద్యాల పట్టణంలోని చ్నిచెరువు పార్కులో తినుబండారాల రేట్లు, బోటింగ్ రేట్లు అధికంగా ఉన్నాయన్న ఆరోపణలు దృష్ట్యా ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు, పర్యాటక శాఖ అధికారులతో విచారణ జరిపించి రేట్లు నిర్ధారించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. చిన్న చెరువు గట్టు సమీపంలో రోడ్డు మార్గాన ఉన్న గ్యాప్‌లో ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు ఎస్టిమేట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి



పర్యాటక శాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

పంపాలన్నారు. యాగంటి, అవుకు, ముచ్చుమర్రి, సంగమేశ్వరం ప్రాంతాలలో ఉన్నపర్యాటక శాఖకు సంబంధించి ఉన్న వసతి గృహాలు, డార్మెటరీలు, రెస్టారెంట్లకు పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి లీజుకు ఇచ్చేలా చూడాలని టూరిజం శాఖ అధికారి సత్యనారాయ ణను ఆదేశించారు. నంద్యాలలో హరిత హోటల్ నిర్మాణానికి అవసరమయ్యే రెండు ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జాయింట్ కలెక్టర్‌ను సూచించారు. నంద్యాలలో నగరవనం ఏర్పాటుకు అవసరమయ్యే అటవీ భూములను గుర్తించి సంబంధిత ప్రతిపాదనలను సమర్పించాల ని అటవీ శాఖ అధికారులను సూచించారు. జిలీల్లాలో పర్యాటక శాఖ ఆధీనంలో ఉన్న స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. జిల్లాలోని ప్రాచీన సంస్కృతులు, నృత్య ప్రదర్శనలు ఇతర సాంస్కృతిక రంగాల సంబంధించిన సాంప్రదాయ కళలను గుర్తించి ప్రమోట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి, విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ఎస్ఇ ఇరిగేషన్ వెంకటరమణ, డిఎస్‌డిఓ రాజు, డిఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి, డివిఎం చంద్రమౌళి, టూరిజం అడ్మిన్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అంతటా మోస్తరు వర్షపాతం నమోదు

(మొదటి పేజీ తరువాయి)

80ఎంఎం వర్షం ఎక్కువగా కురిసినట్లు నమోదైంది. అయితే 15రోజుల్లోనే ఈ వర్షపాతం నమోదైంది. మిగతా 15రోజుల నుంచి గత మూడురోజుల వరకు జిల్లాలో ఎటువంటి చినుకు జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. తుఫాన్ ప్రభావంతో మూడురోజుల నుంచి కురుస్తున్న వర్షంతో రైతులు కొంత ఊరట చెందుతున్నారు. సోమవారం రాత్రి 8మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా మిగతా మండలాల్లో అత్యల్పంగా వర్షపాతం నమోదైంది. వాటిలో అత్యధికంగా కర్నూలు అర్బన్‌లో 19.4ఎంఎం నమోదు కాగా పత్తికొండలో 18.6ఎంఎం, కర్నూలు రూరల్‌లో 18.2ఎంఎం, మంత్రాలయం, కల్లూరులో 13.2ఎంఎం, నందవరం 12.6ఎంఎం, ఎమ్మిగనూరు 10.6ఎంఎం, సి.బెళగల్ 9.8ఎంఎం నమోదైంది. మిగతా మండలాలైన మద్దికెరలో 9.6ఎంఎం, కోసిగి, పెద్దకడుబూరు 8.6ఎంఎం, గోనెగండ్ల 7.2ఎంఎం, కౌతాళం 6.8ఎంఎం, ఆలూరు 6.4ఎంఎం, ఓర్వకల్లు, హోళగుంద 6.2ఎంఎం, చిప్పగిరి 5.0ఎంఎం, హాలహర్వి, తుగ్గలి 4.2ఎంఎం, ఆస్పరి 3.6ఎంఎం, ఆదోని, వెల్దుర్తి 3.4ఎంఎం, దేవనకొండ, క్రిష్ణగిరి 2.8ఎంఎం, కోడుమూరు 2.6ఎంఎం వర్షపాతం నమోదు కాగా గూడూరులో 0.4ఎంఎం వర్షపాతం నమోదైంది.

# గాజులదిన్నె ప్రాజెక్టులో అడుగంటుతున్న నీరు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్: :** గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు లో నీరు అడుగంటి పోవడంతో ప్రాజెక్టు వెలవెల పోతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 0.95 టీఎంసీ నీర (గ్రాస్) మాత్రమే ఉంది. మంగళవారం కోడుమూరుకు తాగునీటి కోసం కుడి కాలువ ద్వార 100 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. అలాగే ఎడమ కాలువ ద్వార గాజుల దిన్నె, హెచ్ కైరవాడి గ్రామస్థులకు 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. దీంతో రోజురోజుకు ప్రాజెక్టులో నీరు అడుగంటి పోతుంది. ఎగువ ప్రాంతాలలో ఇప్పటి వరకు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరే వర్షం కురియలేదు. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.5 టీఎంసీలు, ప్రాజెక్టు కింద 25వేల ఎకరాలు సాగు భూమి ఉంది.గత రెండేళ్లుగా జూన్ చివరి నాటికి ప్రాజెక్టులో వరద నీరు వచ్చి సంవృద్ధిగా చేరేది. ఈ ఏడాది జూలై నెల సగం గడిచి నప్పటికి ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో వర్షాలు కురియక పోవడంతో ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరలేదు. దీంతో ప్రాజెక్టు వెలవెల పోతుంది. ఈ ప్రాజెక్టు కింద డోన్, పత్తికొండ, క్రిష్ణగిరి తాగునీటి పథకాలకు నీరు సరఫరా అవుతుంది. ప్రాజెక్టులో వరద నీరు వచ్చి చేరితేనే ప్రాజెక్టు కింద ఆయకట్టు భూములు పంట సాగుతో కళకళలాడుతాయి. వర్షం కోసం రైతులుఆశగాఆకాశంవైపుఎదురు చూస్తున్నారు.



ప్రాజెక్టులో నీరు తగ్గిన దృశ్యం

# జిల్లా పోలీసు కార్యాలయాన్ని జిల్లాఎస్పీ ఆకస్మిక తనిఖీ

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంను కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మంగళవారం ఆకస్మీకంగాక తనిఖీ చేశారు.ఈతనిఖీలలో భాగంగా డిపిఓలోని అన్ని విభాగాల పనితీరు గురించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి అడిగి తెలుసు కున్నారు. డిపిఓలోని సిసి కెమెరాల కంట్రోల్ రూమ్, డయల్ 100రూమ్,డి.సి.ఆర్.బి , ఆర్మ్‌డురిజర్వుడు ఆయుధాల బెల్లఫాం, పోలీసు క్యాంటిన్,ఫుడ్ కోర్టు, గ్యాస్ గోడౌన్, జిమ్ సెంటర్, వాటర్ ప్లాంట్ తదితర పరిసరాలను జిల్లా ఎస్పీ పరిశీలించి పోలీసు అధి కారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాస రావు, పిసిఆర్ సిఐ శివశంకర్ , డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, కోర్టుమానిటరింగ్ సిఐ రామయ్యానాయుడు, ఆర్ ఐలు, ఎస్సైలు,ఆర్‌ఎస్సైలు ఉన్నారు.



సూర్య



## దోమల నుంచి రక్షించుకుంటే...
# వ్యాధులు దూరం


చెంచులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గోపాల్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు వ్యాప్తించే ప్రమాదం ఉందని, దోమల నుంచి రక్షించుకుంటే వ్యాధుల రాకుండా కాపాడుకోవచ్చని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమలాపురం గూడెంలో డాక్టర్ గోపాల్ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ చెంచు గూడెంలో ఇంటింటికి తిరిగి జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలను సేకరించడంతో పాటు చిరు వ్యాధులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. దోమల భారి నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవడం వల్ల వ్యాధులు దరి చేరవని అన్నారు. దోమల భారి నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని అన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రజిత, ఆరోగ్య కార్యకర్త మహేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


పీర్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని పెసరవాయి గ్రామంలో మంగళవారం నాడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మొహరం సందర్భంగా అలీ అక్బర్ పీర్లను ప్రత్యేక ఫతేహాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిసి రైతులు అభివృద్ధి చెందాలన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు చెప్పిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. పెంచిన పింఛన్లతో అవ్వ,తాతల ముఖాలలో చిరునవ్వు కనిపిస్తుందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, వంగాల మురళీమోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎస్.ఎ. రఫీక్, గని, హర్షవర్ధన్, కృష్ణయాదవ్, శ్రీనివాస్ యాదవ్, రామచంద్రారెడ్డి,ఈశ్వర్‌రెడ్డి, రాచమళ్ళు శ్రీనివాసులు, కంది పనివాసులు, యుగంధర్‌రెడ్డి, రాజు, రమణారెడ్డి, వడు లక్ష్మిదేవి, ఒడ్డు ప్రశాంతి, సుభద్రమ్మ, తూము బాలేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ మాలిక్ బాషా, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైంగిక దాడులను అరికట్టాలి



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రోజురోజుకు చిన్నారులు, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని ప్రజాసంఘాల(ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, ఆర్‌వీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు అరుణ, జయమ్మ, రంగప్ప, హుసేన్‌బాష, క్రిష్ణ, శేషాద్రి, శ్రీనివాసులు మాట్లాడుతూ 75ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో రోజురోజుకు చిన్నారులపై, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని వారు విమర్శించారు. ఈ దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మహిళలను దేవతలుగా పూజించే రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు పద్మ, సుజాత, శ్యామల, అమర్, ఆర్యన్, అబ్బు, యోగి, ఖాజా, ఆదిత్య, హేమంత్, కళ్యాణ్, గౌతం, మహేష్, భరత్, ఎల్లయ్య, చందు, రాముడు, పుష్ప పాల్గొన్నారు.

# ఆప్రాన్, ఐడీ కార్డులు తప్పనిసరి

### జీజీహెచ్ సూపరింటెండెంట్


వార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు ఆప్రాన్, ఐడీ కార్డులు తప్పనిసరిగా వేయాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజనవైద్యశాలలోని పలు విభాగాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ విభాగంలో మెడికల్ ఆఫీసర్ల అటెండ్ రిజిస్టర సమయపాలన గురించి ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ల సిగ్నేచర్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాజువాలిటీలోని సివిల్ వర్క్సపై ఆరా తీశారు. వైద్యులు సమయపాలన తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాలీ చిట్టినరసమ్మ, డాక్టర్లు రామశివనాయక్, లక్ష్మిభాయి, వెంకటరమణ, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి కేసులను గుర్తించండి


కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శివశంకరుడు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** కుష్టువ్యాధి (లెప్పసి)లను గుర్తించాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు తెలిపారు. మంగళవారంనాడు బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు కుష్టువ్యాధి సర్వే జరుగుతుందని కావున ఆశావర్కర్లు, ఎ.ఎన్.ఎంలు, మెయిల్ వాలంటీర్లు సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. కొత్త కేసులు గుర్తించి వారిని స్థానిక ఆరోగ్య కేంద్రానికి పంపాలన్నారు. ముఖ్యంగా కుష్టువ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రసి వల్ల వ్యాపిస్తుందని ఈ వ్యాధి సోకిన వ్యక్తి తగ్గినప్పుడు తుమ్మినప్పుడు బ్యాక్టీరియా ద్వార ఇంకొకరికి వ్యాపిస్తుందని కనుక కుష్టు వ్యాధి సోకిన వ్యక్తి శరీరం మీద 1 లేదా ఎక్కువగా మచ్చలు కలిగి ఉండటం మచ్చలు పాలిపోయిన రాగి రంగు కలరు ఎరుపు రంగులో ఉండటం చేతిల్లో ఏదైనా పట్టుకుంటే జారిపోవడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. అలాంటి వాటిని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోహెల్, ఎంపిఈవొ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ ఆయమ్మ హెల్త్ ఎడ్యూకేటర్ సరస్వతి, ఎ.ఎన్.ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్

## జన సైనికుడు కుటుంబానికి ఆర్థికసాయం


మృతి చెందిన జనసైనికుడు బోయ రవి(30)

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని క్రిష్ణాపురం గ్రామంలో సోమవారం జనసైనికుడు బోయ రవి(30) గుండెపోటుతో మరణించాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల జనసైనికులు మధు రాయల్, కలుగొట్ల నాగరాజు, బుక్కాపురం మధు, శేఖర్, సత్యంరెడ్డి, మృతుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి కొంత నగదును ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసైనికులు పాల్గొన్నారు.

## అటెండర్ కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న అధికారులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న చాంద్‌బాషా సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆత్మకూరు డివిజన్ ఆర్డీఓ దాసులు బాధిత కుటుంబానికి పరామర్శించి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్, డిప్యూటి తహశీల్దార్లు చంద్రశేఖర్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం కర్ణాటకం మల్లి అనే వ్యక్తి మృతి చెందాడని ఎస్సై రాజారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన కర్ణాటకం మల్లి వయసు 26 తండ్రి కర్ణాటకం పుల్లారెడ్డి అనే వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడని ఈనెల 13 సాయంత్రం కడుపునొప్పి భరించలేక ఇంట్లోకి వెళ్లి పురుగుల మందు తాగినాడని గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడని మృతిని అన్న కర్ణాటకం రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మృతుడికి ఇంకా వివాహం కాలేదని ఎస్సై తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం..!

### భారీగా ఆస్తి నష్టం



**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** కూలీపనులు చేస్తూ తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించాలని ఎంతో కష్టపడి పిల్లలను చదివించారు ఆ తల్లితండ్రులు. ఇంకా చివరిగా ఒక్క కోర్స్ చేస్తే అబ్బాయికు ఉద్యోగం వస్తుంది అనే ఆశ పడేసరికి ఆ ఇంటిలో జరిగిన అగ్నిప్రమాదం వల్ల చదువుకుంటున్న విద్యార్థి జీవితం ప్రశ్నార్థకంగా మారిన ఘటన ఎమ్మిగనూరు పట్టణంలో చోటు చేసుకుంది.ఎమ్మిగనూరు పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న మహేశ్వరి,శ్రీనివాసులకు చెందిన గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె పూర్తిగా దగ్ధమైంది. కూలి పనులు చేస్తూ వారికి ఉన్న ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. వీరిలో ఒక కుమారుడు ఎంబీఏ చదువుతుండడంతో, ఉద్యోగం కోసం తిరుపతిలో ఓ కోర్సులో చేర్పించాలని తల్లిదండ్రులు 5 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని వచ్చి ఇంట్లో కూడ పెట్టారు. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించడంతో గుడిసెలో ఉన్న ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో, ఇంట్లో ఉన్న డబ్బు, బంగారు, ఇంటి సామాగ్రి మొత్తం కాళీ బూడిదయింది. దీంతో ఆ కుటుంబం మొత్తం ఒక్కసారిగా రోడ్డున పడింది. ఈ ప్రమాదంతో దాదాపు 15 లక్షల పైగా ఆస్తి నష్టం జరిగినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

## ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలి


పరిశీలిస్తున్న ఎంపీడీవో

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని పుసులూరు, బొల్లవరం, బస్తిపాటు, చిన్నటేకూరు గ్రామాల్లోని నీటి ట్యాంకులను పరిశీలించారు. ట్యాంకుల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించాలన్నారు. గ్రామాల్లో పారిశుభ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఈవోఆర్డీ రవికుమార్ ఉన్నారు.

సూర్య

బుధవారం | 17 జులై 2024

# శ్రీ కామేశ్వరీ అమ్మవారికి సారె సమర్పణ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో సారె సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మహానంది గ్రామానికి చెందిన పలువురు మహిళలు క్షేత్ర పరిధిలోని గరుడ నందీశ్వర స్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా మహానంది క్షేత్రానికి చేరుకున్నారు. అక్కడ వేద పండితులు, ఆలయ అధికారులు సారె తీసుకువచ్చిన మహిళలను ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో వేద పండితులకు అమ్మవారికి తీసుకొచ్చిన చీర, సారెను అందజేశారు. వేద పండితులు వేద మంత్రాలతో అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి ఇష్టమైన గోరింటాకును అందజేశారు. వారు తీసుకువచ్చిన తీపి పదార్థాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. మహిళలకు వేద ఆశీర్వచనాన్ని అందించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహిళలు పుట్టింటి సారెగా అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని, ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.



మహానంది క్షేత్రంలో అమ్మవారికి సారె తీసుకొస్తున్న మహిళలు



వేద పండితులకు సారె అందజేస్తున్న మహిళలు

## వైద్యశాఖ మంత్రిని కలిసిన కర్నూలు ఎంపీ



వైద్యశాఖ మంత్రితో కర్నూలు ఎంపీ నాగరాజు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను మంగళవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఆయన నివాసంలో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌తో భేటీ అయిన ఎంపీ నాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గిరిజన తండాల్లో మొహర్రం వేడుకలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిరిజన తాండల్లో మంగళవారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. చెరువుతాండలో జరిగిన మొహర్రం వేడుకల్లో జడ్పీటీసీ పులికొండనాయక్, మాజీ జడ్పీటీసీ నారాయణనాయక్, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పులికొండ నాయక్ మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఐక్యతతో కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకల్లో పాల్గొనడం ఆనవాయితీ అన్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు చెరువు తాండలో జరిగే మొహర్రం వేడుకల్లో పాల్గొని తమ మొక్కలు తీర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.పలు గ్రామాల్లో పెద్దసరిగెత్తు వేడుకలు జరిగాయి. తుగ్గలి, జొన్నగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలున జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.



మొక్కు తీర్చుకుంటున్న జడ్పీటీసీ పులికొండనాయక్

## లొద్దిపల్లెలో ఘనంగా మొహర్రం వేడుకలు



**ఓర్వకల్లు మెజర్ న్యూస్ :** లొద్దిపల్లి గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం సాయంత్రం నుంచి గ్రామంలో అలీ అక్బర్ మౌలాలి స్వామి పీర్లకు భక్తులు ముడుపులు మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. మంగళవారం రాత్రి పెద్ద సరిగెసు పెద్దయ్య మహమ్మద్ అలీ దస్తగిరయ్యా ఘనంగా నిర్వహిస్తారు. బుధవారం తెల్లవారుజాము నుంచి పీర్లను మేళతాళాలతో తప్పెటలతో ఊరేగింపుగా చేస్తారు. సాయంత్రం ఏటికి సాగనంపడంతో పీర్ల మొహరం పూర్తవుతుంది.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మతసామరస్యానికి ప్రతీక మొహరం పండుగ అని తెలుగుదేశం పార్టీ యువ నేత శ్రీపతి బుజ్జప్ప అన్నారు. మంగళ వారం నన్నూరులో మొల్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టిం చిన పీర్ల చావడిలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అలీ అక్బర్ పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు సాపూరి హరి అప్ప శ్రీ శెట్టి రవీంద్ర ప్రసాద్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎం శంషుద్దీన్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు హుస్సేన్ సర్కార్ నాసిర్ మహమ్మద్ షఫీ అక్బర్ బాషా ముజావర్లు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పెద్ద సరిగెత్తు వేడుకలు

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకులో, గ్రామీణ ప్రాంతాలలో సోమవారం పెద్ద సరిగెత్తు వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పీర్ల చావిడిలలో గల గత వారం రోజులుగా పీర్లను అందంగా కొలువుదీరి సోమవారము పెద్ద సరిగెత్తు సందర్భంగా రాత్రి ఊరేగింపుగా బయలుదేరి రాజుగారి ఇంటికి వెళ్లి తిరిగి ఆయా పీర్ల చావిడీలకు కొలువుదీరుతాయి పెద్దసరిగెత్తు సందర్భంగా కొంత మంది విచిత్ర వేసాధారణతో ప్రజలను ఆకట్టుకున్నారు. గ్రామ ప్రజలు కూడా తండోపతండాలుగా గ్రామంలోని పీర్ల చావిడిలను సందర్శించి తమ మొక్కుబడులు చెల్లించి ఫాతేహాలు సమర్పించుకుంటారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా పెద్ద సరిగేసు పండుగ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** మొహర్రం పండుగలో భాగంగా మంగళవారం సాయంత్రం మండలంలోని పెద్ద సరిగేసు పండుగ ఘనంగా జరిగింది.స్థానికంలోని బాలా మసీదు,శాలీ మసీదు,గరడి ఇల్లు,రాజానగర్ కాలనిల్లో ప్రతిష్టాపించిన పీర్ల దేవుళ్ళను భక్తులు భక్తిశ్రద్దలతో పూజించారు.దేవుళ్ళకు చెక్కర నైవేద్యం కొత్త దుస్తులు (ముండాస)ను దేవుళ్ళకు సమర్పించారు.రాత్రి దేవుళ్ళను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.భక్తులు దూలేవ్ అంటు నినాదాలు చేశారు.దప్పులను కొడుతూ చిందులు వేస్తు ఆలాయి ఆడారు. మండలంలోని ఎండిహల్లి, సుళవాయి, హెబ్బటం, గజ్జహళ్లి, ఇంగళదహాళ్, వందవాగలి, నెరణికి, ఎల్లార్తి ఇతర గ్రామాల్లో పెద్ద సరిగేసు పండుగ ఘనంగా జరిగింది. పోలీసులు బంధోబస్తును నిర్వహించారు.



పీర్ల దేవుళ్ళను ఊరేగిస్తున్న దృశ్యం

## వృద్ధాశ్రమంలో అన్నదానం

### – టీడీపీ రాష్ట్ర నాయకులు ఉమ్మి సలీం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని పట్టణంలోని జీవనజ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఉమ్మి సలీం జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వృద్ధ అనాధులతో ఆశీర్వాదాలు తీసుకున్నారు. అంతకుముందు ఆశ్రమంలోని నిరాశ్రయులకు శాలువలతో సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశ్రమంలోని నిరాశ్రయులు వారి జీవితాల్లో ఎన్నో ఒడిదుడుకులను చూసిన వారితో నా జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందకరమైన విషయమన్నారు. అన్నదానం అన్నిదానాలకన్నా గొప్పదని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలతోపాటు పట్టణాభివృద్ధికి తోడ్పడుతానని పేర్కొన్నారు. అనంతరం ఆయనకు అభిమానులు, కార్యకర్తలు శాలువలు, పూలమాలలతో సన్మానించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.



నిరాశ్రయులను సన్మానిస్తున్న ఉమ్మి సలీం



రక్తదానం చేసిన యువకులతో ఉమ్మి సలీం

**ఉమ్మి సలీం అభిమానుల రక్తదానం**

మొహర్రం పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు ఉమ్మి సలీం అభిమానులు దాదాపు 50మంది యువకులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త బస్టాండు సమీపంలోని నిర్వహించిన రక్తదాన శిభిరానికి అభిమానులు, యువకులు భారీఎత్తున పాల్గొని ఉమ్మి సలీం పట్ల అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, రక్తదానంలో పాల్గొన్నారు.

## శాకాంబరీ అలంకారానికి కూరగాయలు విరాళం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి చేసే శాఖాంభరీ అలంకారానికి అవసరమయ్యే కూరగాయలను నంద్యాలకు చెందిన కూరగాయల వ్యాపారి లక్కబోయిన ప్రసాద్ విరాళంగా అందజేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంగళవారం వారు దాత గృహంలో కలిసి కూరగాయలు విరాళంగా అందజేయాల్సిందిగా అధికారులు కోరిన వెంటనే 1000 కిలోల కూరగాయలను విరాళంగా అందజేస్తానని తెలిపినట్లు అధికారులు తెలిపారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కూరగాయల దాతను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

## హంతకులను కఠినంగా శిక్షించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆదోని మండలం నాగనాథనహల్లి గ్రామంలో దళిత మహిళ బసివిని గుండమ్మను అగ్రకులస్తులు ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేయడం దారుణమని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గొందిపల్లె మాలతి అన్నారు. మంగళవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి బీజేపీ అండగా ఉంటు ఒదన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి పరిహారం ఇవ్వాలన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు తరలిరండి

**అవుకు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అవుకులో వెలిసిన శ్రీ షిర్డీసాయిబాబా దేవాలయంలో ఈ నెల 21వ తేదీన ఆదివారము నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ షిర్డీసాయిబాబా సేవా సమితి వారు సోమవారం తెలిపారు. ఈ గురుపౌర్ణమి వేడుకలు గత కొన్ని సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 21వ తేదీ ఉదయం 5గంటలకు సాయిబాబాకు కాకర హారతి అనంతరం అభిషేకాలు జరుగుతాయని అలాగే 8గంటలకు సాయినాధుని గ్రామోత్సవము 12 గంటలకు మధ్యాహ్న హారతి అనంతరం అన్నప్రసాద వితరణ సాయంకాలం 6:45 నిముషాలకు పల్లకీసేవ 8గంటలకు శేజ మారతితోఓ ఈ కార్యక్రమం ముగుస్తుందని వెల్లడించారు. ఈ వేడుకల్లో భక్తులు తరలి వచ్చి అధిక సంఖ్యలో పాల్గొని సాయినాధుని ఆశిస్సులు పొందాలని తెలిపారు.



### కామినేహాల్‌లో పీర్ల దేవుళ్ళకు

# ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు



ఎమ్మెల్యే బాలనాగి రెడ్డిని సన్మానిస్తున్న వైకుంఠం మల్లికార్జున



కామినేహాల్ లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు విరుపాక్షి,బాల నాగిరెడ్డి

**హొలహర్వి, మేజర్‌న్యూస్:** హొలహర్వి మండలంలో కామినేహాల్ గ్రామంలో వెలసిన హాజరత్ హమామ్ హసేన్,హుసేన్ పీర్ల దేవుళ్లకు ఎమ్మెల్యేలు బుసినే విరుపాక్షి,బాల నాగిరెడ్డిన్లు ప్రత్యేక పూజలు చేశారు.మంగళవారం కామినేహాల్ గ్రామంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనార్ధన్ నాయుడు ఆహ్వానం మేరకు ఆలూరు,మంత్రాలయం ఎమ్మెల్యేలు విరుపాక్షి,బాల నాగిరెడ్డి,సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున, ఎంపిపి మారయ్య లు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహారం పండుగ హిందూ, ముస్లిం ల ఐక్యమత్యానికి నిదర్శనం అని అన్నారు.రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలల కాకముందే వైసీపీ నాయకులపై కుట్రలు చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ప్రజలు గుర్తిస్తున్నారని ప్రతి ఇంట్లో మహిళకు1500 ఇస్తానని చెప్పి ఇప్పుడు ఒక్కరికే ఇస్తామని అమ్మ ఒడి,రైతులు కు ఇంతవరకు భరోసా అందివ్వలేదని అన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు హార్దగేరి శీనప్ప, రామిరెడ్డి,నాగరాజులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు

# ఉపాధి మార్గాలను అన్వేషించండి

## –కొత్త యూనిట్లతో ముందుకు రండి



జిల్లా ఉపాధి కల్పనాధికారి అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపాధి మార్గాలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లోని ఉపాధి కల్పన, స్వయం ఉపాధి మార్గాలపై జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి, నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి, జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి సోమశివారెడ్డి తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత రెండు అలవాట్లకు బానిసకాకుండా ఆసక్తి గల రంగాలలో నైపుణ్యం గల శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మార్గాలను అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయం ఉపాధి రంగాలలో ఉన్న అవకాశాలను గుర్తించి నియోజకవ ర్గాల వారీగా యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే సమావేశానికి తీసుకుని రావాలని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఏమి చేయగలమో అన్వేషించాలన్నారు. అగలబత్తుల తయారీ, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, పచ్చళ్ల పరిశ్రమ, మిల్లెట్ బిస్కెట్ల తయారీ తదితర ఉపాధి రంగాల యూనిట్ల స్థాపనకు అవసరమైన వనరుల ను గుర్తించి నూతన ప్రాజెక్టులతో ప్రతిపాదనలు తీసుకుని రావాలన్నారు. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ముమ్మరం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. డోన్‌లో ఉన్న మోడల్ కెరీర్ సెంటర్‌ను నంద్యాల జిల్లా కేంద్రానికి తీసుకుని వచ్చేందుకు సరైన కారణాలలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. జిల్లాలో ఉన్న ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు పటిష్టం చేసి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి సంస్థలు సంయుక్తంగా జాబ్ మేళాలు నిర్వహించి శిక్షణ ఇచ్చిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.

# టీడీపీ, వైసీపీ నేతల మధ్య వాగ్వివాదం

## – టెండర్‌లో పాల్గొనరాదన్న కూటమి నేతలు

## – వాయిదా పడ్డ టెండర్లు



టీడీపీ, వైసీపీ నాయకుల వాగ్వివాదం చేస్తున్న దృశ్యం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని ఝాన్సీలక్ష్మీబాయి కూరగాయల మార్కెట్,పశువులు, ఎద్దుల సంత బహిరంగ మార్కెట్ వేలంలో వైసీపీ కూటమి నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టెండర్లకు ఇరునాయకుల మధ్య హోరాహోరీనా వాగ్వివాదం చేసుకున్నారు. అధికారంలో ఉన్న కూటమి నేతలే టెండర్‌లో పాల్గొన్నాలేతప్ప ప్రతిపక్ష వైసీపీ నాయకులు ఏలా పాల్గొంటారని ప్రశ్నిస్తూ, టెండర్‌లో పాల్గొనకుండా వైసీపీ నేతలు అడ్డుకున్నారు. దాదాపు ఇరు పార్టీల మధ్య వాగ్వివాదం జరగడంతో టెండర్లకు సంబంధించి చలానాలను కూడ వైసీపీ నేతలతో కట్టించుకోకూడదని మున్సిపల్ అధికారులను కూటమి నేతలు ఆదేశించారు. ఇరు నేతల మధ్య వాగ్వివాదం పెరగడంతో మార్కెట్ బహిరంగ వేలాలను అధికారులు 23వతేదికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా, టెండర్లకు కూటమి ఎమ్మెల్యే పార్ధసారధి పాల్గొనప్పటికీ వైసీపీ, కూటమినేతల మధ్య వాగ్వివాదం జరిగింది.

### హొలహర్వి మండలంలో పీర్ల దేవుళ్ళకు

# ప్రత్యేక పూజలు చేసిన వీరభద్రగౌడ్



బాపురంలో వీరభద్ర గౌడ్ కు పూలమాల వేసి ఆహ్వానిస్తున్న టీడీపీ నాయకులు

**ఆలూరు,మేజర్ న్యూస్:** హొలహర్వి మండలంలోని బాపురం, గూళ్యం, కామినేహాల్ గ్రామంలో హసేన్, హుసేన్ పీర్ల దేవుళ్ళకు ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్,యువ నాయకులు గిరి మల్లేశ్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. బాపురంలో టిడిపి నాయకులు సర్పంచ్ నాగేంద్ర, గుండయ్య స్వామి,పాల్ రెడ్డి,బీజేపీ నాయకులు వారికి పూలమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందని అందులో భాగంగా ప్రజలకు ఉచిత ఇసుక అందించారని అన్నారు.పెన్షన్లను ఒకేసారి వెయ్యి పెంచి 7 వేలు అందించారని సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రజలకు పథకాలు అందించారని అన్నారు.అనంతరం ఏరూరు గ్రామంలో సుంకులమ్మ దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగ మల్లప్ప, మహేష్, కృష్ణమనాయుడు, బల్లూరు రామాంజనేయులు, రాము యాదవ్, అంజి, అంబన్న, పంపాపతిలు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకుంటే చర్యలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రకటనదారులు, ఏజెన్సీలు తమ బకాయిలను వెంటనే చెల్లించాలని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటిలో 14ఏజెన్సీలు, 8సినిమా థియేటర్ల నుంచి రూ. 1,69,30,916ల బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఈ బకాయిలను రెండురోజుల్లో చెల్లించకుంటే హోర్డింగ్‌ల తొలగింపుతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

### గ్రామ అధికారులంతా

# సమన్వయంతో పని చేయాలి

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- తాగునీటి బోర్లను సీఈఓ పరిశీలన
- సీజనల్ వ్యాధులకు అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో సమాచారం అడిగిన సీఈఓ



బోరు పనులను పరిశీలిస్తున్న జెడ్పి సీఈఓ



అధికారులతో సమాచారం తెలుసుకుంటున్న సీఈఓ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామంలోని అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని జెడ్పి సీఈఓ నాసర రెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని తాగునీటి బోరు బావుల వద్ద వెళ్ళి పరిసరాలను, మరమ్మత్తులను పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్‌రెడ్డిని ఈ బోరు బావుల నుండి లీకేజీ అయి నీరు కాలుష్యమవుతుందా అడిగారు. ఈనీటిని పరిశీలన నిమిత్తం పంపించినట్లు ఆయన తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన వైద్యాధికారులు వసంత కుమారిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేద స్వరూప, పంచాయతీ సెక్రటరీ, ఏఎన్‌ఎంలను గ్రామంలో జరిగిన అతిసార సంఘటన గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీ కాల్వలో ఉన్న చెత్త చెదారాలను తొలగించాలని, దిబ్బలు లేకుండా చూడాలని, పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరు తప్పు చేసిన సహించేది లేదని వారిపై చర్యలు తప్పవన్నారు. మంత్రాలయం మండల గ్రామ పరిధిలోని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, డ్రైనేజీలను శుభ్రపరిచే విధంగా చూడాలని ఈఓఆర్‌డి ప్రభావతికి సూచించారు. ఎంపిడిఓలు, వైద్యాధికారులు ప్రతి ఒక్కరు సమన్వయంతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచు తమ విధుల పట్ల ప్రభుత్వ అధికారులతో కలిసి గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. తాగునీటి పైపులు లీకేజీ అయిన, డ్రైనేజీ వ్యవస్త, వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని ఆయన తెలిపారు. గ్రామంలో లోతట్టు ప్రాంతాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించాలన్నారు. అస్వస్తతకు గురైన వారికి వైద్యాధికారులు వైద్య చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మునెప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ వేద స్వరూప, ఎఈ శ్రీనివాస్‌రెడ్డి, విఆర్‌ఓ ఆనంద్, వైద్యాధికారులు సురేష్, వసంతకుమారి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజీ




**1. ఒక రైతు తన పంట పొలంలో కీటకాలను నివారించేందుకు తొండలను ప్రవేశపెట్టాడు. ఇది ఒక...?**
1. పర్యావరణ నైతికత పద్ధతి
2. జైవిక నియంత్రణ పద్ధతి
3. జైవిక వ్యవస్థాపనం
4. జై వికవృద్ధీకరణం

**2. మెండల్ ప్రకారం యుగ్మవికల్పకాలలో ఉండే లక్షణం?**
1. లక్షణానికి బాధ్యత వహించడం
2. బీజ కణాల ఉత్పత్తి
3. అంతర్గత లక్షణంగా ఉండడం
4. జన్యువులు జతలుగా ఉండడం

**3. DNA లో లేని నత్రజని క్షారం?**
1. అడినైన్ 2. గ్వానైన్
3. యురాసిల్ 4. థైమిన్

**4. బొద్దింక హృదయంలోకి రక్తం చేరడానికి సహకరించే కండరాలు ఏవి?**
1. వాయునాళ కండరాలు
2. పక్షకార కండరాలు
3. హృదయ కండరాలు
4. ఉరః కుహర కండరాలు

**5. నేనొక విటమిన్ ను నేను పప్పు ధాన్యాలు, గింజలు కూరగాయలు, కాలేయం పాలు మూత్రపిండాలు మొదలుకొని వానిలో లభిస్తాను. నా లోపం వల్ల మీకు నాడీ సంబంధ సమస్యలు కలుగుతాయి నేనెవరిని?**
1. థయమిన్ 2. పైరిడాక్సిన్
3. పాంటోథెనిక్ ఆమ్లం 4. బయోటిన్

**6. పెప్సిన్ : ప్రోటీన్లు : : లైపేజ్ : ..... ?**
1. కార్బోహైడ్రేట్లు 2. కొవ్వులు
3. విటమిన్లు 4. సూక్రోజ్


**7. ఈ క్రింది వాటిని జతపరచండి?**
A. విటమిన్ ( ) 1. స్కర్వి
B. విటమిన్ C ( ) 2. రేచీకటి
C. రేటినాల్ ( ) 3. బెరి బెరి
1. A3,B1,C2 2. A1,B2,C3
3. A2,B3,C1 4. A3,B2,C1

**8. కాంతి ద్వారా నీటి అణువు విచ్ఛిన్నం చెందడం, కాంతి చర్యలోని ఈ సోపానంలో ఉంటుంది?**
1. మూడవ సోపానం 2. మొదటి సోపానం
3. రెండవ సోపానం 4. రెండు, మూడు సోపానలు

**9. న్యూఢిల్లీలో ఉండే పర్యావరణ మంత్రిత్వ శాఖ భవనం పేరు?**
1. రాజీవ్ పర్యావరణ భవన్
2. ఇందిరా పర్యావరణ భవన్
3. నెహ్రూ పర్యావరణ భవన్
4. ఏది కాదు

**10. ప్రపంచంలోనే 12 స్థూల జీవావరణ దేశాల జాబితాలో భారతదేశం ఎన్నో స్థానంలో కలదు?**
1. రెండవ స్థానం 2. మూడవ స్థానం
3. ఐదవ స్థానం 4. ఆరవ స్థానం

**11. ఆదిమానవుని జీవితానికి నిదర్శనమైన రిజర్వ్ అటవీ ప్రాంతం ఏది?**
1. సత్పురా జాతీయ ఉద్యానవనం
2. బోరి అభయ అరణ్యం
3. పచ్ మార్హి వన్యప్రాణుల అభయరణ్యం




4.ఏదికాదు

**12. భారతదేశంలో ఉన్న జాతీయ ఉద్యానవనాల సంఖ్య?**
1. 50 2. 100
3. 100 కంటే ఎక్కువ 4. 150

**13. పట్టుపురుగు జీవిత చక్రాన్ని గుర్తించండి?**
1. గుడ్డు- కోసస్థ దశ- డింబకం - ప్రౌఢ దశ
2. గుడ్డు - డింబకయ- కోశస్థ దశ - ప్రౌఢ దశ
3. గుడ్డు- ప్రౌఢ దశ - కోసస్తదశ- డింబకం
4. ఏదికాదు

**14. కణాల యొక్క ఆకారానికి సంబంధించి క్రింది వాటిలో సరి కానిది?**
1. వర్తులాకారపు - తెల్ల రక్త కణాలు
2. కదురు ఆకారపు- కండరకణం
3. దీర్ఘ శాఖాయిత- నాడీ కణం
4. పైవన్నీ సరైనవి

**15. కేంద్రకత్వచం లేకుండా కేంద్రిక పదార్థాన్ని కలిగి ఉండే కణాలను ఏమంటారు?**
1. కేంద్రక పూర్వ కణాలు
2. నిజకేంద్రక కణాలు
3. నిజకేంద్రక జీవులు
4. కేంద్రక పూర్వ జీవులు

**16. ఈ క్రింది వాటిలో అంటు వ్యాధులకు సంబంధించి సరికానిది?**
1. కలరా,క్షయ 2. జలుబు
3. ఆటలమ్మ 4. ఎయిడ్స్

**17. ఎడ్వర్డ్ జెన్నర్ మసూచి వ్యాధికి టీకాను కనుగొన్న సంవత్సరం?**
1. 1750 2. 1760
3. 1788 4. 1798

**18. ఒకే రకమైన మొక్కలను ఒకే చోట అధిక సంఖ్యలో సాగు చేయడానికి ఏమంటారు?**
1. వ్యవసాయం
2. పోడు వ్యవసాయం
3. పంట
4. మిశ్రమ వ్యవసాయం

**19.మొక్కలు సుమారు ఎంత శాతం నీటిని కలిగి ఉంటాయి?**
1. 60% 2. 80%
3. 90% 4. 95%

**20. ఆహారాన్ని నమిలి తినే కీటకాలు ఏవి?**
1. పేను 2. దోమ
3. చీమ 4. నత్త

**21. ఈ క్రింది వాటిని జతపరచండి?**
A. కుంతకాలు ( ) 1. గుచ్చి, చీల్చే దంతాలు
B. రధనికలు ( ) 2. కొరికే దంతాలు
C. అగ్ర చర్వణకాలు ( ) 3. నములు దంతాలు
D. చర్వణకాలు ( ) 4. విసురు దంతాలు
A B C D
1. 2, 1, 3, 4
2. 1, 2, 3, 4
3. 1, 3, 2, 4
4. 4, 3, 2, 1

**22. క్రింది వాటిని జతపరచండి.**
A. చేప ( ) 1. ఛాతి కుహరం
B. కప్ప ( ) 2. చర్మం
C. వానపాము ( ) 3. మొప్పలు
D. ఉదర వితానం ( ) 4. ఊపిరితిత్తులు, చర్మం
A B C D
1. 2, 3, 1, 4
2. 3, 4, 2, 1
3. 1, 2, 3, 4
4. 4, 3, 2, 1

**23. ఏకలింగ పుష్పాలకు ఉదాహరణ?**
1. మొక్కజొన్న 2. దోస
3. బొప్పాయి 4. పైవన్నీ

**24.క్రియాశీలమైన మరుగులో దాదాపు ఎంత శాతం నీరు ఉంటుంది?**
1. 90% 2. 95%
3. 97% 4. 99%

**25. మానవుని ఊపిరితిత్తుల సామర్థ్యం?**
1. 5400 మీ. లి
2. 5800 మి. లి 3.4200 మి. లి
4. 6000 మి. లి

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)2 | 2)4 | 3)3 | 4)2 | 5)4 | 6)2 |
| 7)1 | 8)3 | 9)2 | 10)4 | 11)1 | 12)3 |
| 13)2 | 14)1 | 15)2 | 16)4 | 17)4 | 18)3 |
| 19)3 | 20)4 | 21)4 | 22)2 | | |
| 23)4 | 24)3 | 25)2 | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S.V.అకాడమీ,
తిరుపతి.

# APPSC Dy EO GENERAL STUDIES

(గత వారం తరువాయి...)

**59. ఆంధ్రప్రదేశ్‌లోని కింది వాటిలో బంగారు ఖనిజాలు అధికంగా ఉన్న జిల్లా ఏది?**
1. చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం
2. కర్నూలు, కడప, శ్రీకాకుళం, గుంటూరు
3. చిత్తూరు, కర్నూలు, కృష్ణా, పశ్చిమగోదావరి
4. కర్నూలు, కడప, ప్రకాశం, విశాఖపట్నం

**60. కింది వాటిలో కృష్ణా నదికి సంబంధించి సరైనది ఏది?**
1. ఇది 851కి.మీ. పొడవు మరియు దాని పరివాహక ప్రాంతం 1.42 లక్షల చ.కి.మీ.లలో విస్తరించి ఉన్నది.
2. ఇది తెల్వారా వరకు పశ్చిమం వైపు ప్రవహిస్తుంది మరియు తరువాత రాణ్ ఆఫ్ కచ్ కు చేరడానికి నైరుతి దిశలో ప్రవహిస్తుంది.
3. ఇది సహ్యాద్రిలోని మహాబలేశ్వరం సమీపంలో ప్రవహించే రెండవ అతిపెద్ద తూర్పున ప్రవహించే ద్వీపకల్ప నది.
4. దీని ముఖ్యమైన ఉపనదులు కబిని, భవాని మరియు అమరావతి.

**61.ఆంధ్రప్రదేశ్‌లో పంట సంజీవని కార్యక్రమం వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. పంట సంజీవని అంటే ఏమిటి?**
1. తెగులు నియంత్రణ
2. నేల పునరుజ్జీవనం
3. వ్యవసాయ గుంటల నిర్మాణం
4. హరిత విప్లవం

**62. తెల్లబంగారం గా తరచుగా సూచించబడే ఏ ప్రధాన వాణిజ్య పంట సాగు ఇటీవల సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో గణనీయంగా విస్తరించింది?**
1. వరి 2. గోధుమలు
3. పత్తి 4. రబ్బరు

**63. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం నౌకాశ్రయం నిర్మాణం రాష్ట్ర మౌలిక సదుపాయాలను పెంచింది. ఈ నౌకాశ్రయం ఏ ప్రాంతంలో ఉన్నది?**
1. అనంతపురం 2. విశాఖపట్నం
3. విజయనగరం 4. నెల్లూరు

**64. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎప్పుడు స్థాపించబడింది?**
1. 26, సెప్టెంబరు 1972
2. 26, సెప్టెంబరు 1973
3. 26, సెప్టెంబరు 1974
4. 26, సెప్టెంబరు 1975

**65. కింది వాటిని సరిగ్గా జతపరచండి.**
1. జగ్గయ్యపేట, సున్నపురాయి గని — ఎ. ఖమ్మం
2. గర్భం మాంగనీస్ గని — బి. కృష్ణాజిల్లా
3. మాధారం డోలమైట్ గని — సి. విజయనగరం జిల్లా

1. 1-సి, 2-ఎ, 3-బి
2. 1-ఎ, 2-బి, 3-సి
3. 1-బి, 2-సి, 3-ఎ
4. 1-సి, 2-బి, 3-ఎ

**66. పర్యావరణం యొక్క ఏ విధి (ఫంక్షన్) అనగా వ్యర్థ పదార్థముల రీసైక్లింగ్ ప్రక్రియ, సజీవ సూక్ష్మజీవుల జీవచర్య ద్వారా సేంద్రీయ పదార్థాన్ని పోషకాలుగా విడదీయడం అని అర్థం.**

## PREVIOUS PAPERS

1. ఉత్పత్తి విధి 2. పృథక్కరణ విధి
3. మద్దతు విధి 4. నివాస విధి

**67.మానవ జీవితానికి మరియు ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇచ్చే పర్యావరణం యొక్క విధులు ఉన్నాయి. వాటిలో మొదటి విధి ఏది?**
1. సేంద్రీయ పదార్థాల రీసైక్లింగ్
2. వ్యర్థాల సురక్షిత శోషణ
3. ముడి పదార్థాల ఉత్పత్తి
4. అతినీలలోహిత వికిరణం నుండి రక్షణ

**జవాబులు :**
59)1, 60)3, 61)3, 62)3, 63)4, 64)2, 65)3, 66)2, 67)3,

## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమీక్షా సమావేశం



అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :**ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని మైనర్ ఇరిగేషన్ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణం లోని ఆమె తన కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డనియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఎక్కడైనా ప్రపోజల్స్ ఉంటే చెరువులకు వెంటనే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఏమైనా సమస్య ఉంటే తన దృష్టి కి తీసుకోని రావాలన్నారు. మైనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు బడ్జెట్ అవసరమైతే తన దృష్టికి తీసుకుని వస్తే సంబంధిత మంత్రులతో మాట్లాడి బడ్జెట్ మంజూరయ్యేలా చేస్తానన్నారు. ఇరిగేషన్‌ఈఈ, డీఈ, ఏఇలు పాల్గొన్నారు.

**తెలుగంగ అధికారులతో సమీక్ష.. :** వాటర్ రెగ్యులేషన్ మరియు రాజోలు రిజర్వాయర్ గురించి తెలుగంగఅధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సమస్యలు తెలుసుకున్నారు.రాజోలు రిజర్వాయర్లో ఎక్కువ మొత్తం నీటిని నిల్వ ఉంచడం వలన రైతుల కు కేసీ కెనాల్ ద్వారా నీటిని అందించవచ్చని తద్వారా రైతులు ఇబ్బందులకు గురికాకుండా ఉంటారన్నారు. పనులు ఏమైనా పెండింగ్ ఉంటే త్వరగా ప్రారంభించాలని అన్నారు. పనులలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. తెలుగు గంగ రాజోలు రిజర్వాయర్‌కి సంబంధించి ఆళ్లగడ్డకు ఏమైనా బడ్జెట్ అవసరమైతే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఇందుకు సంబంధించిన మంత్రులతో మాట్లాడి ఆళ్లగడ్డకు బడ్జెట్ వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ, డిఈ, ఏ ఈ లు పాల్గొన్నారు.

**అర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రతిగ్రామం లో వాటర్ ట్యాంక్ లు నిర్మించి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. ప్రజలు ఎవరు తాగునీటి సమస్య గురించి ఇబ్బందులకు గురికాకూడదన్నారు. వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ఎక్కడైనా వాటర్ ట్యాంకులు లేకుంటే నా దృష్టికి తీసుకొని వస్తే కొత్త ట్యాంకుల నిర్మాణంకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి కొళాయి తప్పనిసరిగా బిగించాలని అందుకు సంబందించిన నిధులను సంబంధిత మంత్రులతో మాట్లాడి మంజూరు చేయించు కుందామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఈ సమావేశం లో ఆర్ డబ్ల్యూ ఎస్ డీ ఈ, ఏ ఈ లు పాల్గొన్నారు.

## ఘనంగా అలీ అక్బర్ పీరు ఊరేగింపు



అలీ అక్బర్ స్వామి ఊరేగిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** చాగలమర్రిలో 10 రోజుల పాటు నిర్వహిస్తున్న మొహర్రం పండుగ వేడుకలలో భాగంగా 8వ రోజు రాత్రి చిన్నమకానం వీధిలోని అరబ్ మస్జిద్ సమీపంలో ఉన్న మకానంలో కొలువైన శ్రీఆలీ ఆక్బర్ పీరును గుర్రంపై వేల మంది భక్తుల దివిటీల వెలుగులో మంగళవారం తెల్లవారుజామున అత్యంత భక్తి శ్రద్ధలతో ఉరేగింపును ఘనంగా నిర్వహించారు.అలీ ఆక్బర్ పీర్ను వివాహం కాని యువకులు ఉరేగించడం సాంప్రదాయం. ఈ ఉరేగింపు కార్యక్రమాన్ని సాంప్రదాయ మేళతాళాలతో చిన్నమకానంలో ప్రారంభమై లాల్ స్వామి మకానం మీదుగా పెద్దమకానం. మొయిన్ బజారు, పాతబస్టాండులోని నిర్వాహకుల ఇండ్ల వరకు కొనసాగి తిరిగి చిన్నమకానంలో కొలువుదీరింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు వారి మొక్కులు తీర్చుకోవడంలో భాగంగా దీవిటిలను వెలిగించి స్వామి వెంట నడిచారు. అలాగే దారివెంట స్వామి వారికి ప్రత్యేక ప్రాతేహలు నిర్వహించారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకోని ఆయన కృప కు పాత్రులయ్యారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణంలోని శ్రీచైతన్యస్కూల్ 3వ బ్రాంచ్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మౌళాబి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని, వాతావరణ సమతు ల్యతను కాపాడుకోవడానికి చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. కొందరు తమ స్వార్థం కోసం చెట్లను నరకడం ద్వారా చెట్లు అంతరించి పోవడంతో వాతావరణ సమతుల్యత లోపించి అధిక ఉష్ణోగ్రతలు, వర్షాలు సక్రమంగా కురవక పోవడంలాంటివి సంభవిస్తున్నాయని, వృక్షాలు త్యాగ ధనమునకు చిహ్నాలని కావున అడవులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి ది తెలిపారు. అనంతరం శ్విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటినా రు. ఈ కార్య క్రమంలో ఎ జి ఎం.సురేష్, కోటయ్య చౌదరి, ప్రిన్సిపాల్ మౌలాభి, డీన్ శాలు మియ్య,ఉపాద్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## లాలు స్వామికి ఫాతిహాల్ సమర్పించిన మాజీ ఎమ్మెల్యే గంగుల



లాల్ స్వామి కి సదింపులు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమరిలోని చిన్న మకనం వీధిలో వెలసిన లాలుస్వామికి ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి కమిటీ సభ్యులు, ఆధ్వర్యంలో మంగళవారం ఫాతిహాల్ చేశారు. కడప కర్నూల్ జిల్లాలో మొహర్రం పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉంది. హిందూ ముస్లింలు ఐక్యంగా ఏర్పడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి లాలు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సకాలంలో వర్షాలు పడి రైతులు సుభిక్షతంగా ఉండాలని ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సంక్షేమ పథకాలైన సూపర్ సిక్స్ పథకాలు అమలుపరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇంకా కొన్ని రోజులు గడిస్తే ఏ పథకాల అమలు పరుస్తారో ఏ పథకాలు అమలుపరచడం విఫలమైతారు వేచి చూడాలని, ఈ పథకాలపై ప్రజలు తిరగబడతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ మండల పార్టీ అధ్యక్షులు కుమార్ రెడ్డి, లాల్ స్వామి కమిటీ అధ్యక్షులుముల్లా జిలాన్ భాష,ఉపాధ్యక్షులు చక్రం ముల్లా షబ్బీర్అహ్మద్, ప్రధాన కార్యదర్శి ముల్లా ఖాదర్బాషా, సంయుక్త కార్యదర్శి ముల్లా ఇబ్రహీం,కోశాధికారి ముల్లా మహమ్మద్ రఫీ, అడ్వైజర్ ముల్లా ఖాజా రసూల్ సభ్యులు ముల్లా జాఫర్, ముల్లా షఫీ, గయాజుద్దీన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాలాల్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, ప్రచార కార్యదర్శి, గణేష్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి తబ్బిబ్ పవన్ కుమార్ గౌడ్( బాబు) శేషరమేష్,రామిశెట్టి శ్రీనివాసులు,గోవిందయ్య,ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, నరసింహుడు, ఫయాజ్, నాయకులు రమణారెడ్డి, మల్లారెడ్డి, వెంకట్రాంరెడ్డి రెహమాన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బంగారు హారం విరాళం





**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** మంగళవారం రోజున హైదరాబాద్ వాస్తవ్యులు నాగోజి వెంకటేశ్వరకుమార్, శివకుమారి దంపతులు మామిడి పిందెలు డిజైనుతో కూడిన బంగా రు హారాన్ని శ్రీ అమ్మవారికి సమర్పించారు.వీరు ఈ హారాన్ని దేవస్థానం కార్యాలయములో కార్యనిర్వహణాధికారిడి. పెద్దిరాజుకు అందజేయడంజరిగింది.ముత్యాలు, ఎర్రరాళ్ళు, పచ్చరాళ్ళు, తెల్లరాళ్ళతో కూడిన ఈ బంగారు హారం మొత్తం బరువు 120 గ్రాములు.ఈ సందర్భంగా వారికి శేషవస్త్రాలను, ప్రసాదాలు, సంబంధిత రసీదు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ హారం విలువ రూ.8,35,000/- అని దాతలు తెలియజేశారు.

## పొగాకులో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించండి

**మన ప్రాంత పొగాకుకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది ..**

**పొగాకు రైతులకు అండగా ఉంటాం**

**జిపిఐ కంపెనీ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జిపిఐ కంపెనీ బర్లీ పొగాకు సాగు చేస్తున్న రైతులు మంచి దిగుబడులు సాధించి,కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిపిఐ కంపెనీ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు రైతులకు సూచించారు. మంగళవారం ఆయన నంద్యాలలో ఆరు జిల్లాల రైతులతో నంద్యాల,కడప, కర్నూలు,అనంతపురం, చిత్తూరు,తెలంగాణ జోగులాంబ గద్వాల జిల్లాల రైతులతో బర్లీ పొగాకు దిగుబడులపై ఆత్మీయ సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులతో కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ జిపిఐ కంపెనీ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి,రైతుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని వారు పండించిన పొగాకు గిట్టుబాటు ధరలు కల్పించి అండగా ఉంటుందన్నారు. కొనుగోలు కేంద్రాలను కూడా సుదూర ప్రాంతాల్లో కాకుండా దగ్గర్లోనే ఏర్పాటు చేశామన్నారు.జిపిఐ కంపెనీ 6 జిల్లాల్లో 450 గ్రామాల్లో,పదివేల హెక్టార్లో, పదివేల మంది రైతులతో బర్లీ పొగాకును సాగు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.పొగాకు నారు పోసినప్పటి నుండి పంట చేతికొచ్చే వరకు జిపిఐ కంపెనీ రైతులకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యంగా ఉంటుందన్నారు.మన రాయలసీమలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని,ఆ భూముల్లో పొగాకు సాగు చేసి అధిక దిగుబడును సాధించి జిపిఐ కంపెనీతో ఒక కుటుంబంలో ప్రయాణం చేయాలన్నారు.రైతుల కష్టాలను,పెరిగిన కూలీల ధరలను దృష్టిలో ఉంచుకొని మంచి గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీజీఎం వైఎస్ పాటిల్,పీఎం రమేష్ రాజ్,సీనియర్ మేనేజర్ బిఎంరవి, ఏరియా మేనేజర్ కోటేశ్వర రావు,కంపెనీ ప్రతినిధులు,బైలర్లు, వివిధ జిల్లాల,గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిడ్జ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విజయవాడలో జరిగిన బిలో 1800ఫీడ్ ఇంటర్నేషనల్ రేటింగ్ టోర్నమెంట్‌లో కర్నూలు రిడ్జ్ స్కూల్ విద్యార్థిని కాండ్లావత్‌రిశ్వితభాయ్ బాలికల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచిందని స్కూల్ కరస్పాండెంట్ జి.గోపినాథ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ జి.సౌమ్య, ప్రిన్సిపాల్ రాజ్‌కమల్, డీన్ రాజేంద్రన్, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేంద్ర, చెస్ కోచ్ ఇమామ్‌హుసేన్ తెలిపారు.



విద్యార్థిని రిశ్వితభాయ్‌ని అభినందిస్తున్న దృశ్యం

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి

**– డిఏఓ మురళీకృష్ణ**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డుల జారీ విషయం పై వివిఏఎస్‌లు, విహెచ్‌ఏ, విఆర్‌ఓలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఏఓ మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ రెవెన్యూ, అగ్రికల్చర్, హార్టికల్చర్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు అందజేయాలని అన్నారు. కౌలు గుర్తింపు కార్డుల వల్ల కలిగే లాభాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. బ్యాంకు రుణాలు, పంట నమోదు, పంట నష్టం, పంట కొనుగోలు, తదితర ప్రయోజనాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డు పొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ విజయశేఖర్, డిప్యూటి తహశీల్దార్ నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం | 17 జులై 2024

### గిరిజన ఆశ్రమ పాఠశాలలో

# నమోదు శాతాన్ని పెంచాలి

- మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి
- విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచండి
- నంద్యాల కలెక్టర్



గిరిజన పాఠశాలలో బాలికలను ప్రశ్నిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పాణ్యం మండలం నెరవాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రిన్సిపల్ మేరీ సలోమిని ఆదేశించారు. మంగళవారం పాణ్యం మండలం నెరవాడ గ్రామంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెరవాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లన్నీ భర్తీ చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పదవ తరగతిలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన సీట్లన్నింటిని భర్తీ అయ్యేలా చర్యలు తీసుకుంటూ విద్యార్థులు డ్రాపవుట్స్ లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే గిరిజన ప్రాంతాలకు వెళ్లి తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు లోపాలు లేకుండా అందించాలన్నారు. పాఠశాల గదులన్నింటిని పరిశీలిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ఆహార పదార్థా మెనూను తనిఖీ చేస్తూ వంటగదిలో ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూ సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం నుంచి ఏదైనా సహకారం కావాలని కలెక్టర్ అడుగగా గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ మేరీ సలోమి పాఠశాలకు రెండు డార్మెటరీలు అవసరం ఉందని కలెక్టర్‌కు నివేదించారు. జనరేటర్, మస్కిటో మెస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే విద్యార్థినులు ఆడుకోవడానికి మైదానం ఉందని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.



బాలికలకు అందించే మెనూ బోర్డును పరిశీలిస్తున్న కలెక్టర్



వంటశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని, వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వారి ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కోట్ల స్వగృహం నందు బీజేపి డోన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సందు వెంకటరమణ నాయకత్వంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కోట్లకు నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను వారు వివరించారు. అందకు స్పందించిన ఎమ్మెల్యే కోట్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నీ మనమందరం కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకుందామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే మనమందరం కలిసి కట్టుగా, ఉమ్మడిగా పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజు, టిడిపి డోన్ నియోజకవర్గ సీనియర్‌నాయకులు కోత్రికే ఫణిరాజు, టిఈ.కేశన్నగౌడ్, బీజేపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెద్దుబండి కిరణ్, బీజేపి పట్టణ అధ్యక్షులు సందు రాజశేఖర్, బీజేపి డోన్ మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, ఆర్‌పిఐ సీనియర్ నాయకులు హుస్సేనప్ప మాదిగ, బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బద్రి సుధాకర్, బీజేపి నియోజకవర్గ మీడియా కన్వీనర్ ఆలా శివప్రకాష్, ఆర్ పిఐ నాయకులు రమేష్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కోట్లను కలిసిన బీజేపి నాయకులు

# మోగిన స్థాయి సంఘ ఎన్నిక నగరా

- విడుదలైన స్థాయి సంఘ ఎన్నికల షెడ్యూల్



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు నగరా మోగింది. ఈ మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ మంగళ వారం షెడ్యూల్ విడుదల చేశారు. ప్రస్తుతం సభ్యులుగా ఉన్న కైప పద్మలత, జివిఎల్‌వి.సుజాత, సంగాల సుదర్శన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, నగరూరు శ్రీనివాసరావుల పదవి కాలం ఈ నెల 31వతేదీన ముగియనుంది. మేయర్ చైర్మన్‌గా వ్యవహరించే స్థాయి సంఘం కమిటీలో 5మంది సభ్యులుంటారు. సభ్యుల పదవి కాలం ఏడాది కాలం మాత్రమే ఉంటుంది. రూ. 10లక్షల నుంచి రూ. 50లక్షలకు సంబంధించి అభివృద్ధి పనులతోపాటు కొన్ని అంశాలకు సంబధించి స్థాయి సంఘం ఆమోదం తప్పనిసరిగా ఉంటుంది. కాగా ఈ స్థాయి సంఘం ఎన్నికలకు 18న నోటిఫికేషన్ విడుదల అవుతుంది. అదే రోజు నుంచి 24వతేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుంది. 24మధ్యాహ్నం 3.00గంటల తర్వాత అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. 25నుంచి28వతేదీ వరకు ఉపసంహరణ, అదేరోజు మధ్యాహ్నం 3.00గంటల తర్వాత అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. ఆగస్టు 1వతేదీన నగర పాలక సంస్థ నూతన కౌన్సిల్ హాల్‌లో పోలింగ్ నిర్వహించి అదేరోజున ఓట్లను లెక్కించి ఎన్నికైన సభ్యులను ప్రకటించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.




# మంత్రిని కలిసిన కర్నూలు జిల్లా నూతన ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి. బిందు మాధవ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార ప్రక్రియల శాఖ మంత్రి టీజీ భరత్‌ని సంకల్ బాగ్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి అంశాలపై మరియు శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన పలు అంశాల పై ఇరువురు చర్చించారు.



# మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ



సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్‌:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో బనగానపల్లె శాసన సభ్యులు రాష్ట్ర రోడ్డు భవనాలశాఖా మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది.

# విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న కర్నూలు ఎంపీ

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారిని మంగళవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎంపీకి ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదాలతో స్వాగతం పలికారు. కనకదుర్గమ్మను దర్శించుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేదపండితులు ఎంపీ నాగరాజుకు వేదాశీర్వచనాలు అందించి అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను, చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



ఎంపీ నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం